విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట   మంగళవారం 28 జనవరి 2025  పేజీలు : 4  వెల : 2.00


## తెలంగాణ వ్యాప్తంగా రైతుభరోసా డబ్బులు పడ్డయ్




తెలంగాణ వ్యాప్తంగా రైతు భరోసా సాయం కింద రైతుల అకౌంట్లో డబ్బులు జమ అవుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా జనవరి 26న(అర్ధరాత్రి) నుంచే రైతుల అకౌంట్లో ఎకరాకు రూ. 6 వేల చొప్పున జమవుతున్నాయి. రైతు భరోసా డబ్బులు పడటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు రైతులు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందంటున్నారు. డబ్బులు పడ్డ అకౌంట్ స్క్రీన్ షాట్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు పలువురు రైతులు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం కొత్తధామరాజుపల్లికి చెందిన మామిడి రాజశేఖర్ ఖాతాలో రైతు భరోసా జమైనట్లు ఆ రైతు తనకు డబ్బులు పడినట్లు వచ్చిన ఎస్ఎంఎస్ స్క్రీన్ షాట్?ను మీడియాతో పంచుకున్నాడు. నాలుగు ఎకరాల 21 గుంటలకు 27,450 నగదు జమైనట్లు తెలిపాడు. ఈ డబ్బులు ఎరువులకు , వ్యవసాయ పనులకు వాడుకుంటానని ఆనందం వ్యక్తం చేశాడు. రైతు భరోసా డబ్బులు జమ చేసినందుకు రేవంత్ ప్రభుత్వానికి రైతు మామిడి రాజశేఖర్ ధన్యవాదాలు తెలిపాడు. జనవరి 26న నాలుగు స్కీంలలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ స్కీం కింద వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు ఏడాదికి రూ. 12వేలు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మొదటి విడత కింద ప్రభుత్వం ఎకరాకు రూ. 6 వేలు జమ చేస్తుంది.

## సూర్యపేటలో యువకుడి హత్య..





సూర్యాపేట జిల్లాలో దారుణం జరిగింది. మామిళ్ళగడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ అనే యువకుడిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. జనగామ రహదారి నుంచి పిల్లల మర్రికి వెళ్లే మూసి కెనాల్ కట్టపై మృతదేహం పడి ఉంది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు బండ రాళ్లతో మోదీ హత్య చేసినట్లు గుర్తించారు. ఆరు నెలల కిందట కృష్ణ ప్రేమ వివాహం చేసుకున్నాడని.. ప్రేమ పెళ్లే ఈ హత్యకు దారి తీసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆరు నెలల కిందే ప్రేమ పెళ్లి కావడంతో కులాంతర వివాహమే కారణమా? లేక ఏవైనా పాత కక్షలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. మృతుడి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. ఆరు నెలల కిందే పెళ్లి కావడంతో యువతి రోదిస్తుంది.

## కేంద్రం అనేక పథకాలు తెలంగాణకు అందిస్తుంది



**జమ్మికుంట, జనవరి 27( మన వార్త ప్రతినిధి)**:హామీలను అమలు చేయలేని కాంగ్రెస్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన మరియు రేషన్ కార్డులలో నరేంద్ర మోడీ ఫోటో లేకపోతే ఆందోళన తప్పదని బీ జె పి ఓ బీ సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి సంవత్సరం కాలం గడచినా కూడా వారు ఇచ్చిన 6 హామీలను అమలు చేయకుండా , తెలంగాణకు కేంద్రం అనేక పథకాలు ఇస్తున్నప్పటికీ వాటిని కేంద్రం ఇస్తున్నట్లు చెప్పకుండా, కేవలం కాంగ్రెస్ పార్టీ సొంత డబ్బాతో కాలయాపన చేస్తున్నదని అన్నారు. ఇంతవరకు తెలంగాణలో కేంద్రం ఇచ్చే నిధులు కాకుండా వారు ఎలాంటి అభివృద్ధి చేయని ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో తోపాటు నూతన రేషన్ కార్డులలో నరేంద్ర మోడీ ఫోటో ను పెట్టి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు చేయాలని జమ్మికుంట మండల బిజెపి అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ సమ్మె నోటీస్ ఆ రోజు నుంచి బంద్ అంటూ అల్టిమేటం




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ)లో మరోసారి సమ్మె సైరన్ మోగింది. సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె బాట పట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందజేశారు ఆర్టీసీ ఎంప్లాయిస్. ఆర్టీసీ క్రాస్ రోడ్?లోని బస్ భవన్లో ఆర్టీసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, పెండింగ్ సమస్యలు పరిష్కారించాలంటూ సోమవారం (జనవరి 27) ఆర్టీసీ జేఏసీ నేతలు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్?కు సమ్మె నోటీసు ఇచ్చారు. మొత్తం 21 డిమాండ్లను ప్రభుత్వం ముందు పెట్టారు ఆర్టీసీ ఉద్యోగులు. తమ సమస్యలు పరిష్కరించకపోతే 2025, ఫిబ్రవరి 9న సమ్మె బాట పడతామని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. సమ్మె నోటీసు అందజేత సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మిక జేఏసీ నేతలు పెద్ద ఎత్తున బస్ భవన్?కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ నేతలు మాట్లాడుతూ.. నెలల పాటు పెండింగ్లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మొత్తం 21 డిమాండ్లతో ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందజేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలైన ఉద్యోగుల సమస్యల్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్లుగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో డిపోలను ప్రభుత్వం ప్రైవేటు సంస్థల చేతుల్లో పెడుతుందని.. ప్రైవేటు కంపెనీల ద్వారా ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావడం వల్ల తమ ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఆందోళనను వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వంలో విలీనం, 2021 పీఆర్సీ, 2017 వేతన పెండింగ్ బకాయిల సమస్యలు పరిష్కరించలేదని.. ప్రభుత్వం వాటిపై దృష్టి సారించి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఉద్యోగులు మరోసారి రోడ్డెక్కేందుకు సిద్ధమవడంతో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరీ.

## మున్సిపాలిటీలకు ప్రత్యేకాధికారులు..




మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగియనుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయా మున్సిపాలిటీలకు ప్రత్యేకాధికారులను నియమిస్తూ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని మున్సిపాలిటీలకు ఆయా జిల్లాల లోకల్ బాడీ అదనపు కలెక్టర్లను ప్రత్యేకాధికారులుగా నియమించింది. కరీంనగర్ నగరపాలక సంస్థలో కొత్తపల్లి మున్సిపాలిటీని విలీనం చేయడంతో దానికి ప్రత్యేకాధికారిని నియమించలేదు. కరీంనగర్లోని చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ప్రఫుల్ దేశాయ్, పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) జే అరుణశ్రీ, రామగుండం నగరపాలక సంస్థకు కలెక్టర్ కోయ శ్రీహర్ష, జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్పల్లి, రాయికల్ మున్సిపాలిటీకు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) గౌతమ్రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడకు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ఖీమ్యానాయక్కు బాధ్యతలు అప్పగించారు. 28తో ముగియనున్న కరీంనగర్ మున్సిపల్ పదవీ కాలం కరీంనగర్ నగరపాలక సంస్థ పాలకవర్గం పదవీకాలం ఈ నెల 28తో ముగియనున్నది. దీంతో నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారిగా కలెక్టర్ పమేలా సత్పతికి బాధ్యతలు ఇచ్చారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## సరస్వతి నది పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు



సరస్వతి నది పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ. 25 కోట్లు మంజూరు చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం క్షేత్రంలో ఈ ఏడాది మే 15 నుంచి 26 వరకు పుష్కరాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాగా.. సరస్వతీ నది పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని కొండా సురేఖ చెప్పారు. మరోవైపు.. సరస్వతి నది పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో భక్తులకు మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం తదితర పనులను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సురేఖ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్‌లను మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనులు చేపట్టి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి సురేఖ సూచించారు. రాష్ట్ర ఏర్పాటుకు పూర్వం 2013లో వచ్చిన సరస్వతీ నది పుష్కరాలను కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్వహించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. కాగా.. సరస్వతీ పుష్కరం అనేది సరస్వతి నదికి జరిగే పండుగ. ఇది సాధారణంగా ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది.

## అంబేద్కర్ చిత్ర పటం పెట్టనందుకు చర్యలు తీసుకోవాలని పిర్యాదు



**జహీరాబాద్, జనవరి 27 (మన వార్తా):** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటం పెట్టనందుకు రాయికోడ్ గ్రామ కార్యదర్శి శివశంకర్ పై చర్యలు తీసుకోవాలని రాయికోడ్ ఎంపీడీఓ కు మాల మహానాడు నాయకులు పిర్యాదు చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటం పెట్టాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ, రాయికోడ్ కార్యదర్శి ఉద్యేశ పూర్వకంగానే గణతంత్ర వేడుకల్లో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటం పెట్టలేదని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన కార్యదర్శి పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఆకాశ్ డిమాండ్ చేశారు. కార్యదర్శి పై పిర్యాదు చేసిన వారిలో మాల మహానాడు జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి ధన్ రాజ్, అందోల్ డివిజన్ అధ్యక్షులు కరుణాకర్, రాయికోడ్ అధ్యక్షులు దుర్గారావు ఉన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు స్పందించాలి



**జహీరాబాద్, జనవరి 27 (మన వార్తా):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పై జరుగుతున్న అవమానాల పై, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, అంబేద్కర్ అనుబంధ సంఘాల నాయకులు స్పందించాలని పలువురు అంబేద్కర్ అభిమానులు డిమాండ్ చేస్తున్నారు. అంబేద్కర్ అనుబంధ సంఘాల పేరుతో ఉన్న ఆయా దళిత సంఘాల నాయకులు దళిత సామాజిక వర్గాల పై జరుగుతున్న దాడులపై వెంటనే స్పందించాలని కోరారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటం పెట్టాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ, ఆయా శాఖల అధికారులు నిబంధనలను ఉల్లంఘించి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటం పెట్టలేదని అన్నారు. అలాంటి అధికారులపై చర్యలకు అంబేద్కర్ సంఘాలు ప్రభుత్వానికి సిఫార్సు చెయ్యాల్సిన అత్మాభిమాన బాధ్యతలను గుర్తు చేశారు. సంఘాల నాయకులుగా ఉండి డాక్టర్ అంబేద్కర్ పుట్టిన రోజు, సచ్చిన రోజుల్లో పాల్గొంటే సరిపోదన్నారు. సంఘం బాధ్యులుగా ఉండి, దళిత సామాజిక వర్గాల పై జరుగుతున్న దాడులను ఎప్పటికప్పుడు ఖండించాలని హితవు పలికారు.

## ప్రజావాణి అర్జీలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి



**–సంబంధిత అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 42 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 19 , హౌసింగ్ 5 , వ్యవసాయ శాఖ 4 , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 3 , మున్సిపాలిటీ 2 , మెప్మా,పశు సంవర్ధ శాఖ , సర్వే ల్యాండ్ , పంచాయితీ శాఖ,వైద్య శాఖ , జిల్లా వెనకబడిన తరగతులు శాఖ,రవాణా శాఖ , చేనేత మరియు జౌళి శాఖ , ఇరిగేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ , జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి శోభ రాణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గణతంత్రం రోజున చికెన్ తో అధికారుల విందు భోజనం



**–అంబేడ్కర్ ను అవమానించిన ఎంపీడీవో, ఎంఆర్ఓ, అధికారులు...**

**రుద్రంగి మండలం 27 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

గణతంత్ర దినోత్సవం వేల రుద్రంగి మండలంలో అధికారుల విందు భోజనంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి జాతీయ పండుగ అయిన స్వాతంత్ర, గణతంత్ర, గాంధీ జయంతి రోజున జీవహింస చేయరాదని అందరికీ తెలిసిందే అందులో అధికారులు సైతం చికెన్ మటన్ సెంటర్లను మూసివేయాలని ఆదేశాలు జారీ చేస్తారు. కానీ ఎవరి మెప్పు కోసమో ఏమో కానీ ఓసి బ్రాహ్మణ కులానికి చెందిన ఎంపీడీవో ఆదివారం గణతంత్ర దినోత్సవ రోజున రుద్రంగి రైతు వేదికలో కొందరు మండల స్థాయి అధికారులు ఓ మండల అధికారి ఇచ్చిన చికెన్ విందు భోజనానికి హాజరై తృప్తిగా ఆరెగించి బెవూరుమన్నారు. జెండా ఎగిరేసి అంబేడ్కర్ ఆశయాలతో రాజ్యాంగాన్ని గౌరవించాలని ఒకపక్క ఉపన్యాసాలు ఇస్తూ మరొకపక్క మేము అధికారులం మమ్ములను ఎవరు అడ్డుకునేవారు లేరని ఉద్దేశంతో ఇలా విందులు ఏర్పాటు చేసుకోవడం ఏంటో అని ప్రజలు సర్వత విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు గసికంటి అరుణ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అవమానించిన ఎంపీడీవోను, తాసిల్దారును వెంటనే సస్పెండ్ చేయాలని లేకుంటే సీఎం రేవంత్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అంబేద్కర్ను అవమానించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు

## జమ్మికుంట మున్సిపల్ ప్రత్యేక అధికారిగా అడిషనల్ కలెక్టర్



**జమ్మికుంట, జనవరి 27( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా అడిషనల్ కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్ లలో పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ లకు మున్సిపాలిటీ లకు ప్రత్యేక అధికారులను నియమించింది. దీంట్లో భాగంగానే జమ్మికుంట మున్సిపాలిటీ కి ప్రత్యేక అధికారిగా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ని నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేసింది.సోమవారం ప్రత్యేక అధికారిగా అడిషనల్ కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపాల్ కమిషనర్ ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్యలున్న కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని తెలిపారు.

## అట్టహాసంగా జిల్లా ఆవోపా ప్రమాణ స్వీకారోత్సవం

**కరీంనగర్ జనవరి 27 ( మన వార్త ప్రతినిధి బిక్కు మల్ల రామ్ సాయి )**

స్థానిక కృష్ణా నగర్ లోని ఆవోపా భవనంలో కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణస్వీకారం ఆదివారం రాత్రి అట్టహాసంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆవోపా ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీధర్, అడ్వైజర్ గంజి స్వరాజ్ బాబు, ఉపాధ్యక్షులు సామా నారాయణ లు ముఖ్య అతిథిలుగా హాజరై జిల్లా ఆవోపా 2025-2027 కాలానికి నూతన కార్యవర్గము చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మొదట జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర్ ప్రసాద్, కోశాధికారి కట్కూరు సుధాకర్ లను, ఉపాధ్యక్షులుగా కొండురి శ్రీనివాస్, కొత్త ప్రకాశ్, దశరథం , వి రవీందర్, ఐత సుధాకర్, పబ్బా అరుణ లతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులను, అదే విధంగా జిల్లా మహిళా విభాగ్ అధ్యక్షురాలిగా బొద్ల గీత రాణి, ప్రధాన కార్యదర్శి లక్కాకుల శ్రీదేవి, కోశాధికారి అక్కినపల్లి లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి వైశ్య భవన్ అధ్యక్షులు చిదుర సురేష్ , జిల్లా మహా సభల అధ్యక్షులు కన్న కృష్ణ, హుజురాబాద్, జమ్మికుంట, టౌన్ ఆవోపా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగొండ మండలం బెండల పాడు గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులపై కాంగ్రెస్ గుండాల దాడిని ఖండించిన బి ఆర్ ఎస్ సుజాతనగర్ మండల నాయకుడు లావుడ్యా సత్యనారాయణ నాయక్



**–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 27 (మన వార్త ప్రతినిధి).....**

**నిన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాటలో కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ పార్టీజిల్లానాయకులు సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్లి..**

లిసంక్షేమ పథకాలు అమలు చేయడం చేతకాక బిఆర్ఎస్ నేతలపై దాడులు చేస్తారా అంటూ మండిపాటు.దాడికి పాల్పడిన కాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేయాలని డిమాండ్ అరెస్టు చేయాలని పోలీసు అధికారులకు డిమాండ్ చేసిన బి ఆర్ ఎస్ పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన లావుడ్యా సత్యనారాయణ నాయకపోలీసులు పక్షపాతం గా వ్యవహరిస్తే పోలీస్ స్టేషన్ ని ముట్టడిస్తామని లావుడ్యా సత్యనారాయణ నాయక్ హెచ్చరికత్వరలో పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రభుత్వానికి వ్యతిరేకంగ పోరాటాన్ని చేస్తామని రేవంత్ రెడ్డిప్రభుత్వానికహెచ్చరించారు

## మన వార్త పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన చుంచుపల్లి ఎస్ ఐ ఏం రవికుమాం



**–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి రూరల్27 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం స్థానిక పోలీస్ స్టేషన్లో మన వార్త పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ -2025ను ఎస్ ఐ ఎం రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారదిగా మీడియా ఉండాలని ఆయన సూచించారు. అవినీతి అక్రమాలను ఎండ గట్టే విధంగా మీడియా ముందుంటుందని. ప్రజాస్వామ్యాన్ని అమలుపరిచే విధంగా మీడియా నాలుగో స్తంభంగా ఉంటుందని పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో మన వార్త రూరల్ రిపోర్టర్ జక్కుల సంపత్ జిల్లా స్టాపర్ జక్కుల ఫాల్గుణ మరియు రిపోర్టర్లు కురిమెళ్ళ శంకర్ తూముల శ్రీనివాస్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## శివ స్వాముల దీక్షల సందర్భంగా అన్నసమారాధన కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**–కూకట్పల్లి జనవరి 27 మన వార్త ప్రతినిధి...**

కె పి హెచ్ బీ రోడ్ నెంబర్ 2 లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ చక్రదిస్తాన కామాక్షీ సమేత ఏకాంబేశ్వర స్వామి( శివాలయం) దేవాలయం లో శివ స్వాముల దీక్షల సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించి నెల రోజుల పాటు జరుగు అన్నసమారాధన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు బి ఆర్ యస్ పార్టీ నాయకులు పులి మురళి, వట్టి ఉపేందర్ రెడ్డి పాతూరి గోపి నాగిరెడ్డి, గోపి స్వామి, ప్రవీణ్ పంతులు, వేణు పంతులు, రామకృష్ణ పంతులు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీ హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ అడ్వైజర్ గా ధరావత్ రాధాకృష్ణ నియమకం



**–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 27 ( మన వార్తా ప్రతినిధి )**

లంబాడీ హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో లంబాడీ హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ అడ్వైజర్ గా న్యాయవాది ధరావత్ రాధాకృష్ణ ని నియమిస్తూ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ నియామక పత్రం అందిచారు ఈ సందర్భంగా ధరావత్ రాధాకృష్ణ మాట్లాడుతూ గిరిజన తెగల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసేస్తానని పేర్కొన్నారు లి ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ కి, న్యాయవాది- ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ కి,లి రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,చందర్ నాయక్, జాతీయ,రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు

## కసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు




**–అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి...**

**–నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 27 ( మన వార్తా ప్రతినిధి )**

ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.నిషేధిత గంజాయి,పీడీఎస్ బియ్యం అక్రమరవాణా,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.


## మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ తో కలిసి పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 27 ( మన వార్తా ప్రతినిధి )**

కొత్తగూడెం ( ) గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియాలో బాడిశ మోహన్ రావు, బాడిశ మహేష్ నూతనంగా ఏర్పాటు చేసిన విజయ ఫార్మసి మెడికల్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ ,సింగరేణి జీఎం మొకాళ్ళ తిరుమలరావు తో పాటుగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు తక్కువ ధరలో మందులు ఇవ్వాలని కోరారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతిదరఖాస్తుపరిష్కారానికిచర్యలు తీసుకోవాలి



**–అధికారులకు సూచించిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 27 ( మన వార్త ప్రతినిధి )**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్ధులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ 4వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**ఇల్లంతకుంట జనవరి: 27 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5,6 తేదీలలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాల్గవ మహాసభల కరపత్రాలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థుల పక్షాన నిలబడుతూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని మండలంలోని గురుకుల పాఠశాలకు పక్క భవనం ఏర్పాటు చెయ్యాలి,కేజీబీవీ పాఠశాలకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు. %ంషి% హాస్టల్ కి పక్క భవనం ఏర్పాటు చెయ్యాలి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా మండలం లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధి కొరకు నూతన కర్తవ్యాలు తీర్మానాల రూపొందించుకొని జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి నాలుగవ ఎస్ఎఫ్ఐ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. ఇట్టి మహ సభలను జిల్లాలో విద్యార్థులు మేధావులు ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బట్టి హరికృష్ణ,పున్ని పవన్ కళాశాల విద్యార్థులు అభిషేక్,సన,రుచిత,అక్షయ్,ఉద్దెశ్రీ, త్రిష,మహేశ్వరి,దివ్య,వర్షిణి,శ్రీపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితునికి జైపూర్ ఫుట్ అందజేతా...



**జమ్మికుంట, జనవరి 27( మన వార్త ప్రతినిధి):**
ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితుని జైపూర్ ఫుట్ అందించారు. జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు బుర్ర అరుణ్ గౌడ్ ( 22) ప్రమాదవశాత్తు తనఎడమకాలు కోల్పోయాడు. ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత ను అరుణ్ సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో శ్రీ భగవాన్ మహవీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో తనకు జైపూర్ ఫుట్ ను అందించారు. బాధితుడు, కుటుంబ సభ్యులు నరహరి ఐఏఎస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు..



**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ....**

**ఇల్లంతకుంట జనవరి: 27 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జాతీయ అధ్యక్షులు అణగారిన వర్గాలకు అండగా నిలిచిన ప్రజా నాయకుడు మంద కృష్ణ మాదిగ వారికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పద్మ శ్రీ. అవార్డు ప్రకటించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ. సోమవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని కులమతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్ధంగా సేవ చేసిన మహాజన నేత,మంద కృష్ణ మాదిగ వారిని గుర్తించి పద్మ శ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్తు మాదిగ జాతి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు,ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు తడ్కపెల్లి భూమయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు,కాసుపాక సురేష్ మాదిగ,పట్నం మహేందర్ మాదిగ సీనియర్ నాయకులు,ర్యాగటి దేవదాసు మాదిగ,కాసుపాక శంకర్ మాదిగ,బదుగు లింగం మాదిగ,కాసుపాక రాములు మాదిగ,తడ్కపెల్లి రాములు మాదిగ,గడ్డం సింహాద్రి,మండల గ్రామాల అధ్యక్షులు,కార్యదర్శులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**ఇల్లంతకుంట జనవరి: 27 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పొత్తూరు,కందికట్కూర్,కిష్టారావుపల్లి,వల్లంపట్ల,అనంతారం,ఇల్లంతకుంట,ముస్కానిపేట,సోమారంపేట,అనంతగిరి,దాచారం గ్రామాల్లో రూ. 1.86 కోట్ల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవిత ప్రమాణాలను పెంచడమే తన ధ్యేయం అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మాజీ సర్పంచుల మండల అధ్యక్షులు చల్ల నారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బదుగు లింగం,పార్టీ నాయకులు పసుల వెంకటి,అంతగిరి వినయ్ కుమార్,వీరేశం,మచ్చ దాసు,సురేందర్ రెడ్డి,నర్సింహారెడ్డి,సత్తవ్వ,కరుణాకర్ రెడ్డి,బొల్లం శ్రీనివాస్ సంబంధిత అధికారులు,మండల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### సమాచార హక్కు చట్టం పోస్టర్లను ఆవిష్కరించిన తెలంగాణ టాలీవుడ్ హీరో మరియు టీమా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.కిరణ్ కుమార్



**-సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి....**

**వేములవాడ జనవరి 27 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ టాలీవుడ్ హీరో మరియు టీమా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.కిరణ్ కుమార్ అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో రవీంద్ర భారతి లో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్,హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్,రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేషన్ పదవి కాలం పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ సంపూర్ రాజు మరియు ఎమ్మెల్యే

## కేపీ వివేకానంద కలిసిన డిప్యూటీ మేయర్ మరియు కార్పొరేటర్లు



**నిజాంపేట్, జనవరి 27(మన వార్త ప్రతినిధి రాజు)**
మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆశీస్సులతో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే నాయకత్వంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి పాటుపడి ఇటీవల పదవీకాలం ముగించుకున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రజిత రవికాంత్, రవి కిరణ్, గాజుల సుజాత, ఆగం రాజు, కాసాని సుధాకర్ ముదిరాజ్, పైడి మాధవి, రఘువేంద్ర రావు, బొర్రా దేవి చందు ముదిరాజ్, కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, సయ్యద్ సలీం,వారి సేవలను కొనియాడుతూ,వారిని ఆత్మీయంగా సత్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ మరియు ఎమ్మెల్యే కేపీ వివేకానందలు . ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సహకారంతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి పనులు చేశామని, పదవులు ఉన్నాలేకున్నా ప్రజల కోసమే పని చేస్తామని అన్నారు. జీవితాంతం రుణపడి ఉంటామని తమ రాజకీయ గురువులు ఎమ్మెల్సీ శంభీపూర్ మరియు ఎమ్మెల్యే కేపీ వివేకానందలు అని తెలిపారు.

## విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం



**ఇల్లంతకుంట జనవరి: 27 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**సమాజము అభివృద్ధి పథములో నడవాలంటే విద్య ఒక్కటే ముఖ్య కారణమనిమానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని తొలిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం అనకాడమీ ద్వారా ఆన్లైన్లో,ఐఐటి,జేఈఈ,నీట్,యు జి ఫౌండేషన్,కోర్సులని అందించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాజస్థాన్ కోట,ఢిల్లీ,ముంబై,బెంగళూరు,చెన్నై,హైదరాబాదు లాంటి నగరాలలో లభించే కోచింగ్ ఈ రోజు మన రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వ విద్యాలయమైన కస్తూర్బా గాంధీ విద్యాలయం ఇల్లంతకుంట మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు. ఈ వినూత్న కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ఎంతో శ్రద్ధ తీసుకుని వయ ప్రయాసలకోర్చి ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అనంతరం ఈ కార్యక్రమం గురించి వివరిస్తూ విద్య ద్వారా మనం పేదరికం అనే విష వలయం నుంచి బయటపడవచ్చు అని తెలిపారు. అలాగే ఆన్లైన్లో వస్తున్న వీడియోలను ఆన్లైన్ కంటెంట్ ని మన సిలబస్ తో పోల్చి మన పిల్లలకు అర్థమయ్యేలాగా వివరించారు. తదనంతరం పిల్లలని ప్రశ్నించి వారి నుంచి ఎంత మేరకు విషయం అవగాహన అవుతుంది అనే విషయం కూడా పరిశీలించారు. కేజీబీవీలలో వండిన ఆహార పదార్థాలను మధ్యాహ్న భోజనం భుజించి భోజనాల పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విద్యార్థినిలకు మంచి విద్యను అందించడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజ్యం,జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి,జి సి డి ఓ పద్మజ,సిడిపిఓ ఉమారాణి ,మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా,పాఠశాల ఎస్ ఓ శిరీష,ఉపాధ్యాయునీలు విద్యార్థులు పాల్గొన్నారు.

## జమ్మికుంట రైల్వే స్టేషన్ లో వసతులు కరువు..



**-మూతపడ్డ మరుగుదొడ్లు...**
**-ఫ్లాట్ ఫరాలపై అపరిశుభ్రత...**
**-ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు...**

**జమ్మికుంట, జనవరి 27( మన వార్త ప్రతినిధి ):** జమ్మికుంట రైల్వేస్టేషన్నిర్వహణలో నిర్లక్ష్యం అలుముకుంది. జమ్మికుంట పరిసర ప్రాంతాల తోపాటు,హుజూరాబాద్ ప్రాంత ప్రజలు సైతం సుదూర ప్రాంతాలకు వెళ్ళడానికి ఇక్కడికే వస్తుంటారు. దీనితో స్టేషన్ కు అధిక ఆదాయం వస్తుంటది. అధికారులు పర్యవేక్షణ లోపంతో కనీస వసతులు కరువయ్యాయి. దీనితో స్టేషన్కు వచ్చి వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతకాలంగా మరుగుదొడ్లను మూసివేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు విసర్జనకు వీలు లేకపోవడంతో నాన్న ఇబ్బందులు పడుతున్నారు. మహిళల బాధ వర్ణణాతీతం. స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో దుర్వాసన వస్తుంది. యాచకులు ఫ్లాట్ ఫారాల పైనే తిండి, తికాన మూత్ర విసర్జన తో స్టేషన్ లో దుర్గంధం వెదజల్లుతుంది. ప్రయాణికులు ముక్కు మూసుకొని వెళు న్నారు. ఆదాయం పైనే దృష్టి సరించిన అధికారులు సౌకర్యాలపై దృష్టి పెట్టడం లేదని, ఇన్ని సమస్యలు వేదిస్తున్నా రైల్వే అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. అధికారులు స్పందించి స్టేషన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

### ఎ పదవి కాలం 5 సం పూర్తయిన సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి మరియు అధ్యక్షులుని

## మరియాదా పూర్వకంగా కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు



**నిజాంపేట్, జనవరి 27 (మన వార్త ప్రతినిధి రాజు)**
పదవి కాలం 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిని మరియాదా పూర్వకంగా కలిసి శాల్వాతో సత్కరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి కార్పొరేటర్లు ఆగం పాండు శ్రీకాంత్ రెడ్డి, జగన్ యాదవ్, నాగరాజ్ యాదవ్, సాయి, ఆంజనేయులు వర్మ పాల్గొన్నారు.

## కళ్యాణ మండపం ప్రారంభించిన ఎమ్మెల్యే



**శంకరపట్నం:జనవరి27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కొత్తగట్టు మత్స్య గిరీంద్ర స్వామి దేవస్థానం ఆవరణలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం ను సోమవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం,రూ.36,30 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఫిబ్రవరి నెలలో జరగనున్న స్వామి వారి జాతర వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయాన్ని అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి,దేవస్థానం ఈవో సుధాకర్, ఆలయ అర్చకులు,డైరెక్టర్లు గరిగే ప్రభాకర్,ఐలయ్య,శ్రీనివాస్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు తడిచెర్ల తిరుపతి, జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ షారుక్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడెపు అజయ్,మండల ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి, మండల ఉపాధ్యక్షులు ఓదెల దేవరాజు, నాయకులు కోరెం రాజిరెడ్డి,మండల నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోనగంటి రాము కు కాలని వసూలు ఘన సన్మానం..



**జమ్మికుంట, జనవరి 27( మన వార్త ప్రతినిధి ):**

వర్డులోని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు సకాలంలో పరిష్కరించి వార్డు అభివృద్ధికి తోడ్పడిన జమ్మికుంట మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ పోనగంటి రాము కు వార్డు ప్రజలు,సన్నిహితులు, మాజీ ప్రజాప్రతినిధుల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి కాంసెట్టి మల్లయ్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు కౌన్సిలర్ గా సేవలందించి ప్రజల మన్ననలు పొందారాని వార్డు అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నాడని కొనియాడారు. తన వార్డులో ప్రతి గల్లీలో సిసి రోడ్లు,డ్రైనేజీలు, నిర్మించి, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి నల్ల కలెక్షన్ ఇచ్చి నీటి సౌకర్యం కల్పించారని తెలిపారు. మోత్కులగూడెం గ్రామానికి సంబంధించిన వైకుంఠధామం వెళ్లడానికి గతంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారని దాన్ని దృష్టిలో పెట్టుకొని సిసి రోడ్డు నిర్మాణం కోసం 35 లక్షల రూపాయలు మున్సిపాలి నుండి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేపించుకొని సీసీ రోడ్డు వేసి ప్రజల సౌకర్యార్థం కోసం తీసుకొచ్చారని అన్నారు. ఐదు సంవత్సరాలుగా వార్డు ప్రజలకు ఎంతో సేవ చేశారాని చెప్పారు. ఈ కార్యక్రమం లో పొనగంటి కొమరయ్య, పొనగంటి శ్రీధర్,పొనగంటి (జెమిని) సురేష్, సతీష్, సురేష్, రాజు ,రాము, విష్ణువర్ధన్, వార్డులోని యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతు కూలీలను మోసం చేస్తోందని బిఆర్ఎస్ ఆరోపణ




**జహీరాబాద్, జనవరి 27 (మన వార్తా):** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని జహీరాబాద్ బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సమావేశమైన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై పలు ఆరోపణలు చేస్తూ మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. మున్సిపాలిటీలో ఉన్న రైతు కూలీలను పరిగణలోకి తీసుకోకుండా గ్రామాల రైతు కూలీలకు మాత్రమే 12 వేల రూపాయల పథకం వర్తింపజేయడం అన్యాయం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 129 మున్సిపాలిటీల్లో 8 లక్షల మందికి పైగా వ్యవసాయ కూలీలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందించాలని డిమాండ్ చేశారు. జహీరాబాద్ మున్సిపాలిటీలో విలీన గ్రామాలైన రంజోల్, పస్తాపూర్, అల్లిపూర్, చిన్న హైదరాబాద్, హోతి గ్రామాల 1280 మంది కూలీలు గతంలో ఉపాధి హామీ పథకం కింద పని చేసి, ఇప్పుడు వ్యవసాయ కూలీలుగా పని చేస్తున్నారన్నారు. జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో నివాసముండే సుమారు 1500 వరకు భూమిలేని వ్యవసాయ కూలీలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు నామా రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షుడు యండి యాకూబ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, నాయకులు సత్యం ముదిరాజ్, వెంకటేశంగుప్తా, గణేష్, నరసింహారెడ్డి, చిన్నమల్లి అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**శంకరపట్నంజనవరి27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం ఇప్పలపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను పూర్తిగా అమలు చేసినందుకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి,మానకొండూర్ ఎమ్మెల్యే డా,కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జగన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఓదెల దేవరాజు,నాయకులు వెంగళ శ్రీనివాస్,చింతిరెడ్డి రమణారెడ్డి,కంబాల స్వామి, గోపాల్ రెడ్డి,రఘుపతి,రవి, బండ మహేందర్, శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...



**ములుగు జనవరి 27 మనవార్త**

పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 38 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 38 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 08 గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్ 01, ఉపాధి కల్పనకు 02 ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మరియు నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలను అభినందనియమన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈ నెల 16 నుండి 20 వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఆశయం మేరకు ప్రతి ఒక్కరి ఉద్యోగి కృషి ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో స్ఫూర్తితో పనిచేయాలని ఆయన సూచించారు. సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయుటలో ఒక టీముగా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉద్యోగి సేవాకాలంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగికి ఆశీర్వాదమని తెలిపారు.ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ చిన్న జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి జాతర విజయవంతం చేయడానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న



**వాజేడు జనవరి 27 మనవార్త**

హైదరాబాదులోని నందినగర్ లో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న తన రాజకీయ గురువు అయినటువంటి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి పుష్పగుచ్ఛమ్ అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ జంపన్న మీరు చేసే సేవా కార్యక్రమాలు బాగున్నాయని హర్షం వ్యక్తం చేశారు.రాబోవు రోజుల్లో ములుగు జిల్లాలో బి ఆర్ ఎస్ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.జంపన్న గారితో పాటు గుండారపు రాజు గంగపుత్ర , బాధవత్ రాజ్ కుమార్,విక్రమ్ యాదవ్ , అన్నారపు నాగార్జున , ములుగు రాజన్న , వేణుగోపాల్ , శ్రీనివాస్ రెడ్డి , తదితరులు హాజరయ్యారు.

## మల్కాజ్గిరి జిల్లా ప్రజావాణిలో వినతి పత్రం చేసిన సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్



**నిజాంపేట్,జనవరి27( వార్త ప్రతినిధి రాజు)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప వద్ద గల వైకుంఠధమం అలాగే కమ్యూనిటీ హాల్ గురించి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రజావాణిలో సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తూర్క చెరువు వద్ద గల వైకుంఠధమం వద్ద సిసి రోడ్డు పనుల నిమిత్తం గత సంవత్సరాల నుండి వైకుంఠధమం గోడ, గేటు పని నిలిపివేయడం వల్ల అ వైకుంఠధమంలోకి స్థానీకంగా ప్రజలు శవాన్ని తీసుకవేళడనికి దారిలేని పరిస్థితి ఉంది అని గుర్తుచేశారు. తూర్క చెరువు గుర్రపు డెక్కలు క్లిన్ చేయరు. వైకుందామనికి వెళ్ళడానికి దారి వెయ్యరు. ఇది ఏమి న్యాయం అని అన్నారు. అంటే ధనికుల వైకుంఠదామనికి ఒక రూల్, పేదలు ప్రజలు వుండే ప్రాంతంలోని వైకుంఠదామనికి ఒక రూలా అని ప్రశ్నించ్చారు. అలాగే గతంలో కమ్యూనిటీ హాల్కు స్థలం కేటాయించి 43లక్షల రూపాయలు ఫండ్ రిలీజ్ చేశారు. . కానీ అది కార్యరూపం దాల్చలేదు అని అన్నారు. కనుక వెంటనే కమ్యూనిటీ హల్ నిర్మిచాలి అని హేచ్చరించారు. అలానే చూసుకుంటూ ఉంటే ఎవ్వరో ఒక్కరు కబ్జా చేస్తారు అని అన్నారు. అలాగే పేద ప్రజలు సంక్షేమ పథకాలు, అర్హులైన పేదల రేషన్ కార్డులు అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక..



**ఇల్లంతకుంట జనవరి: 27 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షునిగా పసుల నరేష్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా బట్టు అనిల్ కుమార్ ఏకగ్రీవంగా సోమవారం రోజున ఎన్నుకోవడం జరిగినది.నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులు శనిగరం అనిల్ కుమార్,కోశాధికారి చిట్యాల సంజీత్,ప్రచార కార్యదర్శిగా దర్శనం నరేష్,శీలం రాజు,సంయుక్త కార్యదర్శులుగా సావనపెల్లి జాన్ సుందర్,శనిగరం మధు,సాంస్కృతిక కార్యదర్శి గొడిశెల రజినీకాంత్,పసుల శ్రీకాంత్,ముఖ్య సలహాదారులుగా గన్నేరం నర్సయ్య,రామంచ లచయ్య,పసుల బాలరాజు మరియు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘాన్ని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరె మరాఠా కమ్యూనిటీ అధ్యక్షునిగా మోకిలి శ్రీనివాస్..



**హుజురాబాద్,జనవరి 27( మన వార్త ప్రతినిధి):**

ఆరె మరాఠా కమ్యూనిటీ హుజురాబాద్ అధ్యక్షునిగా మోకిలి శ్రీనివాస్ (లెక్చరర్), కార్యదర్శి గా మోకిలి శ్రీనివాస్ (అడ్వకేట్)లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని సూపర్ బజార్ ఇందిరా మార్గ్ లో ఆరె మరాఠా కమ్యూనిటీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆరె ల ఐక్యత, ఓబీసీ సాధన కోసం చర్చించారు. సమాజంలో జరిగే ఆర్థిక అసమానతలు అధిగమించేందుకు గల మార్గాలను అన్వేషిస్తున్నట్లు చెప్పారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా అంగరిక శంకర్ ప్రసాద్, కోశాధికారిగా ఉపాసి రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా తిప్పారపు హరికృష్ణ, గోజగాని సునీల్, ఉపాసి నరేష్, మొకిలి రాజయ్య లను ఏన్నుకున్నారు. ఈ సమావేశంలో మొకిలి రాజేందర్, బిక్షపతి, అనిల్, సునీల్, ఉపాసి సురేందర్, సురేష, గోపిశెట్టి శ్రీనివాస్, రమేష్, నవీన్, మారుతి, రమ్య, నాగూర్ల గీత, అంగరిక సుజాత, గోజగాని హామిక తదితరులుహాపాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులు పొలం బాట..




**వీణవంక, జనవరి 27( మన వార్త ప్రతినిధి):**

విద్యుత్ ప్రమాదాల గురించి రైతులకు అవగాహన కల్పించడానికి విద్యుత్ అధికారులు పొలంబాట పట్టారు కరీంనగర్ టెక్నికల్ డీ ఈ కే ఉపేందర్ తోపాటు సీ హెచ్. రాజేందర్ ఏ డీ ఈ జమ్మికుంట మరియు కే శ్రీనివాస్ ఏ ఈ, ఓ పి చల్లూరు విద్యుత్ అధికారులు సోమవారం చల్లూర్ గ్రామంలోని రైతులను కలిసి పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పోలం దగ్గర జరుగు విద్యుత్ ప్రమాదాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం వారి సమస్యలను తెలుసుకొన్నారు.మరియు మోటార్ల వాద్ద కెపాసిటర్లు వాడడం వలన వచ్చు ప్రయోజనాలు గురించి వివరించారు రైతులదరు కెపాసిటార్లు బిగించకొని సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మరియు విద్యుత్ కి సంబంధించి ఎటువంటి సమస్యలున్న మా సిబ్బంది కి తీసుకురావాలి చెప్పారు.